

Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 27 అక్టోబర్ 2026



నవంబరు 12న విడుదల కానున్న

'అ'

రాహుల్ విజయ్, అర్చన అయ్యర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'అ' ' సినిమాపై ఇప్పటికే మంచి బజ్ నెలకొంది. అడివి శేష్ విడుదల చేసిన సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన రావడంతో పాటు. 'బ్లడీ హంగర్' పేరుతో విడుదల చేసిన ఈ చిత్రం గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. ఇటీవల విడుదల చేసిన ఇదేనా ఇదేనా అనే లిరికల్ వీడియో సాంగ్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రాన్ని మొదట అక్టోబర్ 30న థియేట్రికల్ చేయాలనుకున్నారు. అయితే ఏ విషయంలోనూ కాంప్రమైజ్ కానీ ఈ చిత్ర మేకర్స్ చిత్రాన్ని నవంబరు 12న గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు.



'డార్క్ చాక్లెట్'

లాంటి సినిమా ఇంతకుముందు ఎప్పుడూ రాలేదు

హీరో విశ్వదేవ్ రాచకొండ



రానా దగ్గుబాటి, స్పిరిట్ మీడియా, వాల్టెయిర్ ప్రొడక్షన్స్‌తో కలిసి 'డార్క్ చాక్లెట్' చిత్రాన్ని ను సగర్వంగా అందిస్తున్నారు. విశ్వదేవ్ రాచకొండ, బిందు మాధవి లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. శశాంక్ శ్రీవాస్తవయ దర్శకత్వం వహించిన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు ఇప్పటికే మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా నవంబర్ 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు.

'418' కు

ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది

షోలన్నీ ఫుల్ అవుతున్నాయి



పాన్ ఇండియా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ లేటెస్ట్ సూపర్ హిట్ '418'. దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ రూపొందిన ఈ సినిమాతో కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అయ్యారు. నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. చైత్ర ఆచార్, సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలక పాత్రల్లో నటించారు అక్టోబర్ 23న విడుదలైన ఈ సినిమా అద్భుతమైన రెస్పాన్స్ తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.



రజనీకాంత్, కమల్ హాసన్ 'ధర్మన్'లో


లేడీ సూపర్‌స్టార్ నయనతార

సూపర్‌స్టార్ రజనీకాంత్ 'ధర్మన్' సినిమా నుంచి మేకర్స్ మరో ఆసక్తికరమైన అప్‌డేట్ ఇచ్చారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో లేడీ సూపర్‌స్టార్ నయనతార చేరినట్లు ప్రకటిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. రజనీకాంత్, నయనతార మరోసారి జతకట్టడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాజ్ కమల్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ సమర్పణలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌ను కమల్ హాసన్, ఆర్. మహేంద్రన్ నిర్మిస్తుండగా, అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నారు.

'ఇమ్మోర్టల్'

అక్టోబర్ 30 నుంచి సోనీ లివ్‌లో ప్రీమియర్

ఓ అనుకోని పరిచయం.. ఓ మిస్టరీ మహిళ.. బయటకు రాని రహస్యం. ఓ సాధారణ పరిచయం భయంకరమైన మిస్టరీగా మారితే ఏం జరుగుతుంది? ఆకర్షణ వెనుక దాగి ఉన్న చీకటి కోణాలను ఆవిష్కరిస్తూ రొమాన్స్, మిస్టరీ, అతీంద్రియ భయానక అంశాల కలయికతో తెరకెక్కిన తమిళ చిత్రం 'ఇమ్మోర్టల్' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. డెబ్యూ డైరెక్టర్ మరియప్పన్ చిన్నా రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రం అక్టోబర్ 30, 2026 నుంచి సోనీ లివ్‌లో ఐదు భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఈ సినిమాను ప్రేక్షకులు వీక్షించవచ్చు.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 27 అక్టోబర్ 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 27 అక్టోబర్ 2026

'ఆదర్శ కుటుంబం- హౌస్ నెం. 47' త్రివిక్రమ్ గారి సినిమాలకు భిన్నంగా ఉంటుంది: కథానాయిక శ్రీనిధి శెట్టి

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఆదర్శ కుటుంబం -- హౌస్ నెం. 47'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయిక. దీపావళి వెలుగులను కాస్త ముందుగానే తీసుకొస్తూ అక్టోబర్ 30న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

20 ఏళ్ల తర్వాత వెంకటేష్, త్రివిక్రమ్ కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'ఆదర్శ కుటుంబం'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ ఆ అంచనాలను రెట్టింపు చేసింది. విడుదల తేదీ దగ్గర పడటంతో ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక శ్రీనిధి శెట్టి, సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

ఈ సినిమాకు ఓకే చెప్పడానికి మిమ్మల్ని ఎక్సైట్ చేసిన అంశం ఏమిటి?

– త్రివిక్రమ్ గారి దర్శకత్వంలో సినిమా చేయాలనే కోరిక నాకు ముందు నుంచి ఉంది. అలాంటిది ఆయన నుంచి పిలుపు రావడం సంతోషంగా అనిపించింది. పైగా ఇది త్రివిక్రమ్ గారికి, వెంకటేష్ గారికి కూడా కొత్త జానర్. త్రివిక్రమ్ గారి ఫిల్మోగ్రఫీని గమనిస్తే, ఆయన సినిమాలకు పూర్తి భిన్నంగా 'ఆదర్శ కుటుంబం' ఉంటుంది. అందుకే కథ వినగానే ఈ చిత్రంలో ఖచ్చితంగా భాగం కావాలి అనుకున్నాను.

– నాది అమ్మ పాత్ర అయినప్పటికీ, సినిమాకి నో చెబుదామనే ఆలోచన ఒక్క క్షణం కూడా కలగలేదు. ఇలాంటి సినిమాలు, పాత్రలు అరుదుగా వస్తాయి. అసలు త్రివిక్రమ్ గారు, వెంకటేష్ గారి కాంబినేషన్ అంటేనే ఎంతో స్పెషల్. అలాంటిది వారి కాంబినేషన్ లో ఇంత మంచి సినిమాలో భాగమయ్యే అవకాశం రావడం నిజంగా గొప్ప విషయం.

మీ పాత్ర ఎలా ఉంటుంది? కామెడీ చేయడం ఎలా అనిపించింది?

– త్రివిక్రమ్ గారు చెప్పినట్లు ఇది క్రైమ్ కామెడీ మూవీ. డార్క్ కామెడీ ఉంటుంది. నేను మొదటిసారి కామెడీ పాత్ర చేశాను. నేను చిట్ ఫండ్ లో డబ్బులు పోగొడతాను. మొత్తం అప్పులు చేసేస్తాను. ఇప్పటిదాకా ఈ తరహా పాత్రలు చేయకపోవడంతో ఎలా చేస్తాననే సందేహం మొదట కాస్త కలిగినా.. అవుట్ పుట్ చూసుకున్న తర్వాత ఎంతో సంతృప్తి కలిగింది.

త్రివిక్రమ్ గారి డైలాగులు అద్భుతంగా ఉంటాయి. ఆయన డైలాగులు మీరు చెప్పడం ఎలా అనిపించింది?

– త్రివిక్రమ్ గారి డైలాగుల్లో ఎంతో భావం ఉంటుంది. అందుకే ప్రతి డైలాగ్ నేను చెప్పేముందు దాని అర్థం తెలుసుకునే ప్రయత్నం చేశాను. సినిమాలో ఎన్నో అద్భుతమైన డైలాగులు ఉన్నాయి. రైటింగ్ లో ఆయన మ్యాజిక్ కనిపిస్తుంది. ట్రైలర్ లోని "చచ్చే సైన్యం లేకుండా గెలిచే యుద్ధం ఏది సార్?" అనే డైలాగ్ అయితే నాకు మాత్రమే కాదు, అందరికీ ఎంతగానో నచ్చింది.

సినిమా విడుదల ఆలస్యం కావడంపై ఏమైనా నిరాశ చెందారా?

– ఒక సినిమాపై ఏడాదిన్నర కష్టపడి, అవుట్ పుట్ ను ఇంకా మెరుగుపరిచే అవకాశం ఉన్నప్పుడు, కంగారుపడి విడుదల చేసే కంటే కాస్త ఆలస్యంగా రావడంలో తప్పులేదు. ఇదే విషయాన్ని నిర్మాత నాగవంశీ గారు కూడా చెప్పారు. మెరుగైన అవుట్ పుట్ కోసమే అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 30 కి విడుదల తేదీ మార్చడం జరిగింది. ఈ మూడు వారాల సమయం వల్ల ఆదర్శ కుటుంబం మరింత అందంగా మారింది.

మీరు తక్కువ సినిమాలు చేయడానికి కారణం.?

– కంటెంట్ పరంగా నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వస్తున్నాను. 'ఆదర్శ కుటుంబం' కూడా నా మనసుకి నచ్చి ఎంపిక చేసుకున్న సినిమానే. అయితే నేను చేస్తున్న పెద్ద సినిమాలు ఏడాది రెండేళ్ళు సమయం తీసుకుంటున్నాయి. అందుకే తక్కువ సినిమాలు చేస్తున్నాను అనిపిస్తుంది. 'ఆదర్శ కుటుంబం' కూడా 2025 జూలైలో జాయిన్ అయ్యాను. సంవత్సరం దాటి పోయింది.

వెంకటేష్ గారి నటనను మ్యాచ్ చేసే ప్రయత్నం చేశారా?

– వెంకటేష్ గారు అద్భుతమైన నటుడు. కామెడీ టైమింగ్ కానీ, ఎమోషనల్ సీన్స్ లో యాక్టింగ్ కానీ గొప్పగా ఉంటుంది. ఆయనను మ్యాచ్ చేయడం అనేది సాధ్యం కాదు. కానీ, నా వంతుగా ప్రయత్నించాను. ముఖ్యంగా త్రివిక్రమ్ గారి సూచనలతో కామెడీ సన్నివేశాల్లో సహజంగా నటించడానికి ట్రై చేశాను. త్రివిక్రమ్ గారి రైటింగ్, వెంకటేష్ గారి యాక్టింగ్ కలిస్తే కామెడీ ఎంతో సహజంగా ఉంటుంది. ఆ సహజత్వంలో నేను ఇమిడిపోయే ప్రయత్నం చేశాను.

ఆదర్శ కుటుంబం సినిమా చూశారా? ఎలా అనిపించింది?

– ఇటీవలే చూశాను.. చాలా నచ్చింది. ఆదర్శ కుటుంబం సినిమా ఎలా ఉంటుంది అనేది నాకు ముందే తెలుసు. షూటింగ్ సమయంలో ఎంతో ఎంజాయ్ చేశాను. సినిమా చూసినప్పుడు అంతకుమించిన ఆనందం కలిగింది.



కామెడీ, యాక్షన్ సమపాళ్లలో ఉంటాయా?

– ఎక్కువగా కామెడీ ఉంటుంది. యాక్షన్ ఎంత మోతాదులో ఉందనేది మీకు చూశాక తెలుస్తుంది. కామెడీ ఎంత ఎంజాయ్ చేస్తారో, యాక్షన్ కూడా అదే స్థాయిలో అలరిస్తుంది.

త్రివిక్రమ్ గారి గురించి?

– త్రివిక్రమ్ గారు ఎంత గొప్ప దర్శకుడు, ఆయన ఎన్ని గొప్ప సినిమాలు ఇచ్చారనేది నాకు ముందే తెలుసు. అయితే త్రివిక్రమ్ గారిని కలిసిన తర్వాత ఆయన గొప్ప వ్యక్తిత్వం గురించి తెలిసింది. త్రివిక్రమ్ గారు మాట్లాడుతుంటే అందరూ ఎందుకు అలా వింటూ ఉండిపోతారో అర్థమైంది. అంత సీనియర్ దర్శకుడైనా సరే సినిమా కోసం చర్చించడానికి ఎప్పుడూ ముందుంటారు. సెట్ లో మంచి వాతావరణం ఉండేలా చూస్తారు. నటీనటులకు కంఫర్ట్ ఇస్తారు.

హారిక ఉ హాసిని క్రియేషన్స్ బ్యానర్ గురించి?

– ఈ బ్యానర్ లో సినిమా చేయడం సంతోషంగా ఉంది. నటీనటులకు ఎంతో సపోర్టుగా నిలుస్తారు. ఏడాదికి పైగా సాగిన ఈ మూవీ ప్రయాణం ఎంతో బాగుంది. ఈ బ్యానర్ లో మరిన్ని సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను.

తదుపరి ప్రాజెక్టులు?

– కన్నడలో ఒక సినిమా చేస్తున్నాను. తెలుగులో కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి.



Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 27 అక్టోబర్ 2026

PRE RELEASE EVENT

27TH OCT

SHILPAKALA VEDIKA, HI-TECH CITY, HYD
6PM ONWARDS

SMT.MAMATHA PRESENTS
HAARIKA & HASSINE CREATIONS

30TH OCT
IN CINEMAS
WORLDWIDE

TRIVIKRAM
S. RADHA KRISHNA
(CHINABABU)

THAMAN S RAVI K CHANDRAN ISC NAVIN NOOLI A.S.PRAKASH KEVIN KUMAR NIKHIL KODURU





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 /మంగళవారం 27 అక్టోబర్ 2026





Telugu Cinema Daily e-Paper

Regd.by Govt. of India
No. UDYAM-TS-32-0009607

విజయ చిత్ర

మా సినిమా ముచ్చట్లు



ఎడిటర్ : గుర్రపు విజయ్ కుమార్, సెల్: 966606 1789, 8074234040 / మంగళవారం 27 అక్టోబర్ 2026

HAPPY
BIRTHDAY
Ponnur Asha
Artist • Human Rights
Wishing you happiness, success, and
strength in your service to humanity!